తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శుక్రవారం
17 అక్టోబర్ 2025





# కార్యకర్తల అభిప్రాయ సేకరణతోనే డిసిసి ఎన్నిక

- కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను వివరిస్తూ బలోపేతం చేయాలి
- ఏఐసీసీ ఇన్చార్జి సూరజ్ సింగ్ ఠాగూర్, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు అక్టోబర్ 16(జనంసాక్షి) :** తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు డిసిసి అధ్యక్షులు, పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి సూచనల మేరకు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో తాండూరు పట్టణంలోని వెంకొబ ఫంక్షన్ హాల్ లో యాలాల్, బషీరాబాద్ మండలాల నాయకులతో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ జిల్లా స్థాయి సంఘటన్ సృజన్ అభియాన్" సమావేశం నిర్వహించారు. డిసిసి అధ్యక్ష పదవి కోసం దరఖాస్తులను స్వీకరించారు.తాండూర్ నియోజకవర్గం నుండి ధారాసింగ్, ఉత్తమ్ చంద్, శంకరప్ప డిసిసి అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకున్నారు. అనంతరం బూత్ స్థాయి కార్యకర్తలతో ఏఐసిసి ఇన్‌చార్జ్ సూరజ్ సింగ్ ఠాగూర్ మాట్లాడి, పార్టీ బలపర్చడంలో ప్రతి కార్యకర్త పాత్ర కీలకమని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఏఐసిసి తరఫున ఇన్‌చార్జ్‌గా సూరజ్ సింగ్ ఠాగూర్, టీపీసీసీ నుండి బెల్లయ్య నాయక్, ఫైనాన్స్ కమిషన్ మెంబర్ రమేష్ మహారాజ్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత, రెండు మండలాల నాయకులు పాల్గొన్నారు.

# ఇంకా ఎంతమంది బలికావాలి

- రెండేళ్లు గడిచినా మంజూరైన బ్రిడ్జిని నిర్మించడంలో నిర్లక్ష్యం ఎందుకు
- వికారాబాద్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుభాన్ రెడ్డి



**వికారాబాద్ అక్టోబర్ 16, (జనంసాక్షి):** జిల్లా కేంద్రానికి ప్రధాన సమస్యగా ఉన్న హైదరాబాద్ రోడ్ రైల్వేబ్రిడ్జి నిర్మాణానికి గత ప్రభుత్వంలో మంజూరై నేటికీ రెండేళ్లు పూర్తవుతున్న బ్రిడ్జి నిర్మించడంలో ఆలస్యం ఎందుకు జరుగుతుందని, బ్రిడ్జిపై తరచూ ప్రమాదాలతో ట్రాఫిక్ జాంతో ప్రజలు ఇంకెంతకాలం అవస్థలు పడాలని వికారాబాద్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుభాన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు, ఎన్నో ఏళ్ల క్రితం మట్టితో వేసిన రైల్వే బ్రిడ్జి తరచుగా కురుకపోవడం బ్రిడ్జిపై గుంతలు పడడం ప్రమాదాలు జరిగి ప్రజలు ఇబ్బందికి గురికావడాన్ని చూసి వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రశేఖర్ రావు దృష్టికి ఈ యొక్క ప్రధాన సమస్యను తీసుకువెళ్లి దాదాపు 100 కోట్లతో బ్రిడ్జిని సాంక్షన్ చేయించుకురావడం జరిగిందని, అభివృద్ధి జరిగే సమయంలో రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో ప్రజలకు అందుబాటులోకి రావాల్సిన బ్రిడ్జి రెండేళ్లు గడుస్తున్న నిర్మాణ దశలోనే నత్త నడకనకూడా ముందుకు సాగడం లేదన్నారు, మొన్న మొత్కుపల్లి గ్రామానికి చెందిన ఓ యువకుడు బ్రిడ్జిపై జరిగిన ప్రమాదంలో మరణించడం చాలా బాధాకరమని, జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు వెంటనే స్పందించి బ్రిడ్జి నిర్మాణంలో చొరవ చూపి ప్రజలకు రైల్వే బ్రిడ్జి సమస్య నుండి ఉపశమనం కల్పించాలన్నారు.

# క్షతగాత్రురాలిని పరామర్శించిన ఎమ్మెల్యే కసిరెడ్డి



**తలకొండపల్లి అక్టోబర్ 16(జనంసాక్షి):** రోడ్డు ప్రమాదంలో గాయపడి గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని లక్ష్మీ ప్రసన్న,ను కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి పరామర్శించారు.గత నాలుగు రోజుల క్రితం వెల్జాల్ ప్రభుత్వ పాఠశాలలో మాదయ పల్లి గ్రామానికి చెందిన మదిగట్ల లక్ష్మీ ప్రసన్న,గూళ్ల గౌతమి విద్యార్థినీలు పాఠశాల ముగిసిన పిదప బొలెరో వాహనంలో ఇంటికి తిరిగి వెళ్లే క్రమంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.ప్రమాదంలో చేతి విరిగి గాయపడడంతో విద్యార్థు లను హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గురువారం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆస్పత్రికి చేరుకొని గాయపడ్డ లక్ష్మి ప్రసన్న,ను పరామర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్లతో మాట్లాడి విద్యార్థిని లక్ష్మీప్రసన్నకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే లక్ష్మి ప్రసన్న చికిత్స నిమిత్తం రూ,5 వేలు, తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి రూ,5 వేలు ఆర్థిక సహకారాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో వేదాద్రి లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ధర్మకర్త శ్రీనివాస మూర్తి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు గుజ్జల మహేష్,సింగల్ విండో మాజీ చైర్మన్ ఆయిల్ అంజయ్య గౌడ్,మాజీ ఎంపిటిసి మల్లికేడీ అంబాజీ, మాజీ ఉపసర్పంచులు నర్సింహులు, అజీజ్, నాయకులు ఆరిఫ్, కృష్ణయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్, యాదయ్య, ఆంజనేయులు, అశోక్, పాల్గొన్నారు.


## గురుకులాల్లో ఖాళీ సీట్ల భర్తీ కోసం
# దరఖాస్తు చేసుకోండి

- ఈనెల 18న కొత్తగడి గురుకులంలో దరఖాస్తుల ఆహ్వానం
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 16 (జనం సాక్షి) :** జిల్లాలోని అన్ని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ విద్యా సంవత్సరంలో గురుకుల ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థినీ, విద్యార్థులు, గతంలో దరఖాస్తు చేసుకున్న వారితో పాటు, ఆసక్తి ఉన్న వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ నెల 18 వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా వికారాబాద్ తెలంగాణా సాంఘీక సంక్షేమ గురుకుల పాటశాల కొత్త గడి (బాలికల) గురుకుల విద్యాలయంలో దరఖాస్తులు సమమర్పించాలని తెలిపారు. కుల ధ్రువీకరణ పత్రంతో పాటు ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థులు హాల్ టికెట్, ర్యాంకు ధ్రువీకరణ పత్రాలు, ఆదాయం సర్టిఫికెట్ లకు సంబంధించి నకలు ప్రతులు జత పరచాలని సూచించారు.

# త్వరలో మహిళా మార్కెటింగ్ సొసైటి ఏర్పాటు

- ప్రాథమిక మత్స్యకారుల సహకార సహకార సంఘం, నారపల్లి ఆఫీస్‌ను ప్రారంభించిన చైర్మన్ మన్నె రాజు



**ఘట్కేసర్ అక్టోబర్ 16,(జనం సాక్షి):** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండలం పోచారం మున్సిపాలిటీ పరిధిలోని నారపల్లి సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజ్ దగ్గరలోని తిరుమల నగర్ కాలనీలో బుధవారం 'ప్రాథమిక మత్స్యకారుల సహకార సహకార సంఘం- సొసైటీ, నారపల్లి' ఆఫీస్ ప్రారంభోత్సవం జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మన్నె రాజు చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథి జిల్లా ఫిషరీస్ డైరెక్టర్ కరకపట్ల రాము హాజరై జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం చైర్మన్ సొసైటీకి చెందిన చెరువును క్షుణ్ణంగా పరిశీలించి తగు సలహాలు, సూచనలు తెలియజేశారు. "ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. 30 మంది మహిళలతో, మహిళా మార్కెటింగ్ సొసైటీ అతిత్వరలో ఏర్పాటు చేసి, వారిని కూడా, చైతన్యవంతులను చేయ వలసిన అవసరం, ఉపాధి కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన సొసైటీ సభ్యులందరికీ తెలియజేశారు. ఈ నారపల్లి చెరువులపై సొసైటీకి సంపూర్ణ హక్కులు కలిగి ఉన్నారని చైర్మన్ మన్నె రాజు ప్రధానంగా అందరికీ తెలిపారు. ఎవరికైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే తనను సంప్రదించవలసినదిగా తెలియజేశారు. కార్య క్రమ ముఖ్య అతిధులను సొసైటీ సభ్యులు ఘనంగా సన్మానించి, వారికి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమం జయప్రదంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం సంఘం వ్యవస్థాపకులు గుండు శ్రీరామ్మూర్తి, చీఫ్ ప్రమోటర్ కరంకొండ వెంకటయ్య ఆధ్వర్యంలో కోర్ కమిటీ సభ్యులందరి సహకారంతో విజయవంతంగా నిర్వహించారు.

## ఉద్యోగాల కల్పనలో టూరిజం విభాగం ఎంతగానో ఉపయోగపడుతుంది



**ఓయూ అక్టోబర్ 16 (జనంసాక్షి):** ఉద్యోగాల కల్పనలో పర్యాటక రంగం కీలక పాత్ర పోషిస్తుందని, దాని అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఉందని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం కామర్స్ విభాగం ఆధ్వర్యంలో 'గ్లోబల్ టూరిజంలో న్యూ ఎవెన్యూస్ ఫర్ సస్టైనబుల్ డిపార్ట్మెంట్' అనే అంశంపై మూడు రోజుల సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి జూపల్లి కృష్ణారావు, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ఓయూ వీసీ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై సెమినార్ ను ప్రారంభించారు.

## ఉప్పల్ అయిదుగురు జూనియర్ సెలెక్టర్ లపై కేసు నమోదు



**ఉప్పల్ అక్టోబర్ 16 (జనంసాక్షి):** అర్హత లేని వారిని ఆడిస్తున్నారని, డబ్బు లు డిమాండ్ చేసి ఇవ్వని వారిని సెలెక్షన్ నుండి తొలగిస్తున్నారని. బాధితుల ఫిర్యాదు మేరకు ఉప్పల్ పోలీసులు ఐదుగురు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ జూనియర్ సెలెక్టర్లపై కేసు నమోదు చేశారు. కోట రామా రావు అనే వ్యక్తి రాచకొండ సిపికి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఈ చర్యలు తీసుకున్నారు. తన కుమారుడు రాహుల్ కార్తికేయ అండర్-16, అండర్-19, అండర్-23 లీగ్ లలో ప్రతిభ కనబరిచినా, సెలెక్షన్ కమిటీ డబ్బులు అడిగితే ఇవ్వనందున అతన్ని సెలెక్షన్ నుండి తొలగించారని కోట రామారావు ఆరోపించారు.

## కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం



**మల్కాజిగిరి,అక్టోబర్ 16 (జనంసాక్షి):** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాగంటి సునీతను గెలిపించాలని మల్కాజిగిరి బిఆర్ఎస్ పార్టీ నాయకులు జూబ్లీహిల్స్ నియోజకవర్గం షేక్ పేట్ డివిజన్ లోని మారుతీ నగర్ లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న వారి ఇచ్చిన ఆరు హామీలలో ఏ ఒక్కటి కూడా అమలు కాలేదని, మళ్లీ కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్నిటిని ఎత్తివేసే అవకాశం ఉందని ఓటర్లకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి మాగంటి సునీతను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పిన వారమవుతామని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జ్ గుత్తి రామచందర్, మధుసూదన్, రాజేశ్వర్ రెడ్డి, హెలియా, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు కొరత తీర్చండి



**ఉప్పల్ అక్టోబర్ 16 (జనంసాక్షి):** చిలుకానగర్లోని ఎంపీహెచ్ఎస్ ప్రభుత్వ పాంశాలలో ఉపాధ్యాయుల కొరతను తీర్చాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. మేడ్చల్ మల్కా 200 జిల్లా విద్యాధికారిణి విజయలక్ష్మిని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కలిసి ఉపాధ్యాయుల కొరత గురించి వివరించారు. పాఠశాలలో ఇంగ్లీష్, ఫిజిక్స్, బయోసైన్స్ ఉపాధ్యాయులు లేరని తెలిపారు. అయినా విద్యార్థులు గతేడాది పదో తర గతిలో 82శాతం ఉత్తీర్ణత సాధించారని గుర్తు చేశారు. సకాలంలోనే ఉపాధ్యాయుల కొరతను తీర్చేలా చర్యలు చేపడుతానని డీఈఓ హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు.

## పెండింగ్ జీతాలు చెల్లించాలని అతిథి ఆధ్యాపకుల ఆందోళన బాట

- తరగతులు జరగకపోవడంతో విద్యార్థుల ఆందోళన
- ప్రభుత్వం అధ్యాపకుల పెండింగ్ జీతాలు చెల్లించి చదువులు సాగేలా చూడాలి:విద్యార్థులు

**బొంరాస్ పేట,అక్టోబర్ 16 (జనంసాక్షి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలోని బొంరాస్ పేట,హకీంపేట, దౌల్తాబాద్ లలో నూతనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దూర ప్రాంతాలకు వెళ్లి చదివే స్థోమత లేక పేద, మధ్య తరగతికి చెందిన విద్యార్థులు ఆయా కళాశాలలో అడ్మిషన్లు తీసుకున్నారు.గత కొన్ని నెలలుగా సాఫీగా సాగిన చదువులు అతిథి ఆధ్యాపకులు గత వారం రోజుల నుండి జీతాలు చెల్లించాలని ఆందోళనబాట పట్టడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.ప్రతిరోజు కళాశాలకు రావడం కాలక్షేపం చేస్తూ తిరిగి ఇంటికి వెళ్లడం జరుగుతుందని విద్యార్థులు వాపోతున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం అధ్యాపకుల పెండింగ్ జీతాలను చెల్లించి మా చదువులు యధావిధిగా కొనసాగేలా చూడాలని కోరుతున్నారు.వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా అతిథి అధ్యాపకులు ఆందోళన బాట పట్టారు.



నా పేరు తహేవాఫాతిమా ఎంపీహెచ్ డబ్ల్యూ ఫస్టియర్ చదువుతున్నాను.దూర ప్రాంతాలకు వెళ్లి చదవలేక ఇక్కడ కళాశాలలో చేరితే అధ్యా పకులు రాక పోవడంతో ఇబ్బంది పడుతున్నాం.





నా పేరు మహేశ్వరి ఎంపీసీ ఫస్టియర్ చదువుతు న్నాను. గత వారం రోజుల నుండి అధ్యాపకులు వేతనాలు చెల్లించాలని ఆందోళన బాట పట్టడంతో జరగడం లేదు



నా పేరు శివకుమార్ బైపీసీ ఫస్టియర్ చదువు తున్నాను. అతిథి అధ్యాపకులు ఆందోళన బాట పట్టడంతో తరగతుల జర గడం లేదు. ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని సమస్య పరిష్క రించాలి




## సేవా కార్యక్రమాలతో గ్రామాల అభివృద్ధి

- సర్పంచుల సంఘం తాజా మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల జనార్దన్ రెడ్డి

**మొయినాబాద్ అక్టోబర్ 16 (జనంసాక్షి):** సేవా కార్యక్రమాలు నిర్వహించడం వల్ల గ్రామాలు అభివృద్ధి చెందుతాయని సర్పంచ్ల సంఘం తాజా మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కనకమామిడి మాజీ సర్పంచ్ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని కనకమామిడి గ్రామంలో నగరంలోని బాగ్లింగంపల్లిలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కళాశాల విద్యార్థులు జాతీయ సేవా కార్యక్రమంలో భాగంగా రెడ్డి గ్రామంలో గత ఐదు రోజుల నుంచి వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గురువారము గ్రామ సమీపంలో గల వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పరిసరాలు పరిశుభ్రత పిచ్చి మొక్కలు తొలగించడం తో పాటు గ్రామంలోని ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. సందర్భంగా గ్రామ తాజా మాజీ సర్పంచ్ జనార్దన్ రెడ్డి పాల్గొని ఆయన మాట్లాడుతూ..గ్రామాలలో విద్యార్థులు చేస్తున్న స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని అన్నారు. విద్యార్థులు విద్యా పరిమితం కాకుండా అన్ని రంగాలలో పాలుపంచుకున్నప్పుడే విద్యతో పాటు విజ్ఞానాన్ని పెంపొందించుకుంటారని సూచించారు. అంబేద్కర్ కళాశాల విద్యార్థులు గ్రామ స్థాయి నుండి జాతీయ సేవా కార్యక్రమం ఎన్ఎస్ఎస్ లో



భాగంగా పరిసరాల పరిశుభ్రత పిచ్చి మొక్కల తొలగింపు మూఢనమ్మకాలపై అవగాహన కల్పించడం రైతులకు పంటలపై వివరించడం ఎంతో బాగుందని తెలిపారు. విద్యార్థులు చేస్తున్న సేవా కార్యక్రమాలు అవగాహన ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మట్ట శేఖర్, కళాశాల కరస్పాండెంట్ సరోజ వివేకానంద, ప్రోగ్రాం అధికారి శ్రీధర్, కుమారస్వామి, శ్రీనాథ్, గ్రామ నాయకులు వెంకటేశ్వర స్వామి టెంపుల్ కమిటీ మెంబర్సలక్ష్మీకాంత్ రెడ్డి, బల్వంత్ రెడ్డి, జగదీశ్వర్ చారి, దయాకర్ ఎస్ఎస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మోమిన్‌పేట పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

- పట్టణ పరిసరాల్లో పరిశ్రమలు ఏర్పాటుకు సహకరిస్తాం
- రాబోయే ఎన్నికల్లో గ్రామ సర్పంచిగా ఎన్నుకుంటే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలకై పారిశ్రామిక వాడను తీసుకువస్తా
- మోమిన్ పేట స్వాతంత్ర సర్పంచ్ అభ్యర్థి ఎండి అప్సర్ షరీఫ్



**మోమిన్ పేట అక్టోబర్ 16 (జనంసాక్షి):** మోమిన్ పేట మండల కేంద్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపరిచి మోమిన్ పేట పరిసరాల పరిధిలో పారిశ్రామిక వాడను ఏర్పాటు చేసేందుకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని మోమిన్ పేట గ్రామపంచాయతీ స్వాతంత్ర సర్పంచ్ అభ్యర్థి ఎండి అప్సర్ షరీఫ్ పేర్కొన్నారు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మోమిన్ పేట పరిసర ప్రాంతాల్లో నిరుద్యోగ యువకుల కోసం పారిశ్రామిక వాడను ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు మోమిన్ పేట గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజాసేవ చేయాలని ఉద్దేశంతో రాజకీయాల్లోకి వచ్చి స్వాతంత్ర అభ్యర్థిగా సర్పంచ్ బరిలో నిలుస్తున్నానని ఆయన అన్నారు ఒక్కసారి అవకాశం కల్పిస్తే మోమిన్ పేట రూపురేఖలు మార్చి ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానని ఆయన అన్నారు ఏ రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా స్వాతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలుస్తానని ఆయన తెలిపారు.

## సెవెన్ హీల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమాన్ శంకుస్థాపనలో కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ అక్టోబర్ 16 (జనంసాక్షి):** ఉప్పల్ డివిజన్ లోని సెవెన్ హిల్స్ కాలనీ కమాన్(ముఖద్వారం) భూమి పూజ గురువారం జరిగింది.భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి విచ్చేశారు.కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, కాలనీలవాసుల సమక్షంలో కమాన్ శంకుస్థాపన (భూమి పూజ ) వైభవంగా జరిగింది.సెవెన్ హిల్స్ కాలనీ ముఖధ్వరం నిర్మాణానికి సహకరిస్తున్న కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులను కాలనీ సభ్యులను కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రత్యకంగా అభినందించారు.ఈ కార్యక్రమం లో సెవెన్ హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీధర్ గుప్తా,మధుకర్ రెడ్డి ,విజేందర్ రెడ్డి ,సల్లా ప్రభాకర్ రెడ్డి,శ్రీనివాస్ ,వెంకటేష్ ,రామ్ రెడ్డి ,లక్ష్మణ చారి ,బాలేశ్వరయ్య ,రామయ్య సోమిరెడ్డి నారాయణ ,సత్తయ్య ,ఎల్లయ్య ,మల్ రెడ్డి పాల్గొన్నారు.



# గబ్బిలాలపేటలో లిక్కర్ బెల్ట్ షాపులపై రామన్న ఆగ్రహం

- ప్రజల ప్రాణాలు కాపాడాలంటే బెల్ట్ షాపులు వెంటనే మూసివేయాలి

**జవహర్ నగర్, అక్టోబర్ 16 (జనంసాక్షి):** మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గబ్బిలాలపేటలో మద్యం బెల్ట్ షాపులు అనుమతులు లేకుండా సాగుతున్న నేపథ్యంలో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గబ్బిలాలపేట కాలనీ వ్యవస్థాపకులు తూరుగొండ రామన్న, కరాటే రాజు, నాగభూషణం లతో కలిసి ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన రామన్న తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ జవహర్ నగర్ పరిధిలో పేద ప్రజలు కాయ కష్టం చేసి బతుకుతున్నారు. అయితే ఈ లిక్కర్ బెల్ట్ షాపులలో మద్యం తాగి వారి జీవితాలు నాశనం చేసుకుంటున్నారు. చిన్న వయసులోనే ఎంతోమంది ప్రాణా లు కోల్పోతున్నారు. చనిపోయిన వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి ఇప్పటికీ అధికారులు కనీసం స్పందించడం లేదు. ఇకనైనా ఈ లిక్కర్ బెల్ట్ షాపులకు ముగింపు పలకాలి. గబ్బిలాలపేటలోని అన్ని బెల్ట్ షాపులను తక్షణమే మూసివేయాలాని రామన్న హెచ్చరించారు. ఇది ఇలాగే కొనసాగితే ప్రజలు స్వయంగా బెల్ట్ షాపులను మూసివేయడానికి ముందుకు వస్తారు. ఇది ఒక్క



గబ్బిలాలపేట సమస్య మాత్రమే కాదు జవహర్ నగర్ పరిధిలోని ప్రతి కాలనీ ప్రజల ఆవేదన ఇదే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని బెల్ట్ షాపుల మూసివేతకు ఏకగ్రీవంగా మద్దతు తెలి పారు. అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# నిమ్స్‌లో 'వరల్డ్ అనస్థీషియా డే' వేడుకలు

**ఖైరతాబాద్, అక్టోబర్ 16 (జనంసాక్షి) :** నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అనస్థీషియా లజీ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎం.శ్రీలత ఆధ్వర్యం లో గురు వారం 'వరల్డ్ అనస్థీషియా డే' వేడుకలు ఘనంగా నిర్వహించారు. నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్ప, డీన్ ప్రొఫెసర్ లిజా రాజశేఖర్ జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అనస్థీషియాలజీ నిపుణుల పాత్ర, రోగుల నొప్పి నివారణలో వారి కృషి, మరియు రోగులలో నమ్మకం కలిగించే సేవలను స్మరించు కున్నారు. ఉదయం నిర్వహించిన సింపోజియంలో 'ఫ్రమ్ బర్డెన్ టూ బ్రేకత్రు ఇన్నోవేటివ్ పర్స్పెక్టివ్స్ ఆఫ్ పెయిన్ మెడిసిన్' అనే అంశంపై డాక్టర్ బ్రయా న్ జె.మారస్కల్చి, డాక్టర్ శ్రావణి దుర్భాకుల, డాక్ట ర్ సాయిరామ్ అట్లూరి ప్రసంగించారు. అనంతరం డాక్టర్ అక్షయ్ కుమార్ కర్ నేతృత్వంలో 'పెయిన్ మానేజ్మెంట్ సర్వీసెస్ ఎట్ నిమ్స్' అనే అంశంపై ప్రసంగం జరిగింది. ఈ సందర్భంగా స్పెషాలిటీ బ్లాక్ గ్రౌండ్ ఫ్లోర్ లో ప్రీ-అనెస్తేటిక్ అసెస్మెంట్ క్లినిక్ (పిఎసి) పెయిన్ మానేజ్మెంట్ సర్వీసెస్ ఓపీడీ లను డైరెక్టర్ ప్రొఫెసర్ బీరప్ప చేతుల మీదుగా ప్రారంభించారు. తరువాత జరిగిన ప్రాక్టికల్ సెష న్‌లో ఆరోగ్య సిబ్బందికి బేసిక్ ఎయిర్వే మానేజ్మెం ట్ స్కిల్స్ పై శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ



కార్యక్రమం మిలినియం బ్లాక్ 5వ అంతస్తు సిమ్యు లేషన్ ల్యా బ్‌లో నిర్వహించారు. మధ్యాహ్నం జరిగిన క్విజ్ కార్యక్రమంలో 'ప్రోత్రూంబిన్ కాంప్లెక్స్ కాన్సంట్రేట్స్ ఫోర్ మానేజ్మెంట్ ఆఫ్ లైఫ్-త్రీటెనింగ్ బ్లీడిం గ్' అనే అంశంపై ప్రొఫెసర్ ఎం.శ్రీలత(విభాగాధిపతి, అనస్థీ షియాలజీ) ప్రసంగించారు. అలాగే 'ఏ పీక్ ఇంటూ అనేస్తేసిలజీ' అనే వీడియో ప్రెజెంటేషన్‌తో పాటు వినోదాత్మక కార్యక్రమాలు కూడా నిర్వహించారు. కార్యక్రమం ముగింపులో నిర్వాహకులు 'వికేర్‌వెన్‌యూఆర్‌నాట్‌అవేర్' అనే నినాదంతో అనస్థీ షియాలజీసేవల ప్రాధాన్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమానికి నిమ్స్ వైద్యులు, అధ్యాపకులు, వైద్య విద్యార్థులు,ఆరోగ్య సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# 18న జరిగే బీసీ బంద్‌కు మద్దతు తెలిపిన వివిధ వర్తక, వ్యాపార వేత్తలు విద్యాసంస్థలు



**తాండూరు అక్టోబర్ 16(జనంసాక్షి):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలనే డిమాండ్‌తో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో అక్టోబర్ 18వ తేదీ శనివారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించబోయే బీసీ బంద్ కార్యక్రమానికి మద్దతుగా తాండూర్ పట్టణంలోని పలు సంఘాలు, సంస్థలు, నాయకులు మద్దతు ప్రకటించారు. బీసీ జేఏసీ నాయకులు కందుకూరి రాజ్ కుమార్ , ఈడిగ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో, తాండూర్ పట్టణంలోని టిఎస్‌ఆర్టిసి. ఎండి సురేష్ , ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్, ప్రైవేట్ జూనియర్ కాలేజీ యాజమాన్యం , క్లాత్ మర్చంట్ , రెడీమేడ్ మర్చంట్, అసోసియేషన్, గ్రేయిన్ సీడ్స్ అసోసియేషన్, థియేటర్ యాజమాన్యం ప్రతినిధులను కలసి బంద్‌కు మద్దతు తెలపాలని కోరారు. ఈ సందర్భంగా వారు బంద్‌కు పూర్తి మద్దతు తెలియజేస్తూ, సామాజిక న్యాయం కోసం బీసీల పోరాటంలో భాగస్వాము అవుతాము అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిజిఎస్ మాజీ కౌన్సిలర్ సాంబూరి సోంశంకర్, బీసీ సంఘం సీనియర్ నాయకులు సయ్యద్ సుకూర్, విద్యావంతుల వేదిక నాయకులు పర్యాద రామకృష్ణ, బీసీ సంఘం నాయకులు లక్ష్మణ చారి, శివకుమార్, పరమేష్, విజయలక్ష్మి, నర్సమ్మ, మంజుల, వివేక్, కిరణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే శంకరయ్య

## ఆనందం వ్యక్తం చేసిన లబ్ధిదారులు



**జిల్లేడు చౌదరిగూడ (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో లబ్ధిదారులు సంక్షేమ పథకాలను మెండుగా అందుకుంటున్నారు గురువారం నాడు షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరయ్య ఆధ్వర్యంలో కల్యాణలక్ష్మి షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులు అందుకున్నారు. ఎమ్మెల్యే కార్యాలయంలో ఈ చెక్కులను అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ప్రజాపాలన పై హోర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లేడు చౌదరిగూడ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చలివెంద్ర పల్లి రాజు, తహసీల్దార్ జగదీశ్వర్, చెంద్రశేఖర్ సత్యంరెడ్డి, చెందు, మహిళా అధ్యక్షురాలు పిట్టా రజిత యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుమార్.సోసేల్ మీడియా ఇంచార్జి యాదగిరి. కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుషాయిగూడ పోలీస్ స్టేషన్ హెల్త్ క్యాంప్

## పోలీసులకు వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు



**కాప్రా,అక్టోబర్ 16 (జనంసాక్షి) :** పోలీసులు విధి నిర్వహణలో తమ ఆరోగ్యా న్నిపై దృష్టి సాధించడం లేదని కుషాయిగూడ ఇ న్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి పేర్కొ న్నారు. తులసి లైఫ్ హాస్పిటల్,సోలిస్ హాస్పిటల్, ఎస్బిఐ లైఫ్ ఆధ్వర్యంలో గురువారం కుషాయిగూడ పోలీస్ స్టేషన్ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బందికి బ్లడ్ టెస్ట్, ఐ టెస్ట్, డెంటల్ టెస్ట్ వంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య పరీక్షలో కుషాయిగూడ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి, ఎస్సైలు సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్,వెంకన్న, సునీల్ రెడ్డి, విజయ్,సిబ్బంది పాల్గొన్నారు.

# రోగుల పట్ల శ్రద్ధతో వైద్య సేవలు అందజేయాలి

## జిల్లా ఆస్పత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే



**తాండూరు అక్టోబర్ 16(జనంసాక్షి):** రోగుల పట్ల శ్రద్ధతో వైద్య సేవలు అందజేయాలని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు గురువారం తాండూరు పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మితంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగుల హాజరు పట్టికను పరిశీలించి, రోగులతో మాట్లాడి వైద్యసేవలు ఎలా అందుతున్నాయని ఆరాతీశారు. ఏమైనా సమస్యలున్నాయా అని ఉద్యోగులు, డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరిండెంట్ విజయ్ కుమార్, డాక్టర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విజయ స్కూల్ విద్యార్థి

- వర్షిత్ రెడ్డిని అభినందించిన స్కూల్‌కరస్పాండెంట్ రాజేశ్వర్



**కాప్రా, అక్టోబర్ 16 (జనంసాక్షి) :** కబడ్డీ అండర్ 14 బాలుల విభాగంలో విజయ హై స్కూల్ విద్యార్థి ఆర్ఆర్ వర్షిత్ రెడ్డి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం హర్షనీయమని విజయ హై స్కూల్ కరస్పాండెం ట్ కొప్పునూరి రాజేశ్వర్ పేర్కొన్నారు. సరూర్నగర్ ఇం డోర్ స్టేడియంలో ఎస్ జి ఎఫ్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు. పోటిల్లో కాప్రా, విజయ హై స్కూల్ విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. ఈ పోటిల్లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా లోని వికారాబాద్ జిల్లా , మేడ్చల్-మల్కా జ్గిరి జిల్లా ల క్రీడాకారులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఫైనల్ అండర్ 14 కబడ్డీ బాలుర విభాగం లో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా రెండవ స్థానం సంపాదించుకోగా కాప్రా విజయ హై స్కూల్ విద్యార్థి ఆర్.ఆర్.వర్షిత్ రెడ్డి రాష్ట్రస్థాయి ఎంపిక అయ్యాడు. ఈ సందర్భంగా విద్యార్థి వర్షిత్ ను పాఠశాల కరస్పా ండెంట్ కొప్పునూరి రాజేశ్వర్, డైరెక్టర్ కే.వీణ, హెడ్ మిస్ట్రెస్ పద్మావతి, ప్రిన్సిపాల్ వెంగబాబు ప్రశంసించారు.

# అక్టోబర్ 18న జరిగే బంద్ కు మద్దతు ప్రకటించిన మాస్



**హయత్ నగర్, అక్టోబర్ 16 (జనంసాక్షి):** 42% బీసీ రిజర్వేషన్ల సాధనకై అక్టోబర్ 18న జరిగే బంద్ పర్ జస్టిస్ కు మన ఆలోచన సాధన సమితి (మాస్) వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. "ఇది నిరసన కాదు – బీసీల హక్కును చరిత్రలో ముద్రించే ఆత్మగౌరవ బంద్" అని వారు పేర్కొన్నారు. బంద్ విజయానికి స్పష్టమైన వ్యూహంతో మాస్ ప్రముఖుల సమావేశం జరిగిందని, ప్రతి బీసీ స్వరమే ఈ బంద్ కు బలం కావాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాస్ గౌరవాధ్యక్షులు గడ్డం నరసింహ గౌడ్, పూస నరసింహ నేత, దొంత ఆనందం, ఉపాధ్యక్షులు దేవేందర్, జి విద్యాసాగర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బచ్చన బోయిన శ్రీనివాసులు, ప్రచార కార్యదర్శులు పెద్దవూర బ్రహ్మయ్య, గుణగంటి చంద్రశేఖర్ గౌడ్, రామచంద్ర గౌడ్, కేశవ్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల ఉద్యమానికి జై కొట్టిన అఖిలపక్షం

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలి
- అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు
- బీసీ సంఘాల సన్నాహక సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ టీజేఎస్ సిపిఐ సిపిఎం పార్టీ నాయకులు



తాండూరు అక్టోబర్ 16(జనంసాక్షి): బీసీ రిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన స్టేను నిరసిస్తూ రాష్ట్రంలో జరిగే బీసీ రిజర్వేషన్ల ఉద్యమానికి అఖిలపక్షం జై కొట్టింది. హైకోర్టు ఇచ్చిన స్టే పై సుప్రీంకోర్టుకు వెళ్లాలని అలాగే బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించడానికి ప్రధాని నరేంద్ర మోడీని అఖిలపక్షంతో సీఎం రేవంత్ రెడ్డి వెళ్లి కలిసి కేంద్రంపై ఒత్తిడి పెంచాలని బీసీ రిజర్వేషన్లు పెంచే వరకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించవద్దని ఈరోజు జరిగిన అఖిలపక్ష సమావేశం ఏకగ్రీవంగా డిమాండ్ చేసింది బుధవారం తాండూర్ లోని వినాయక కన్వెన్షన్ హల్ లో బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే పరిష్కార మార్గాలు భవిష్యత్ కార్యాచరణ పై బీసీ జేఏసీ నాయకులు కందుకూర్ రాజ్ కుమార్ మరియు ఈడిగ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో అఖిలపక్ష రాజకీయ పార్టీలు బీసీ సంఘాల బీసీ మేధావుల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈనెల 18 వ తారీఖున జరిగే బీసీ బంద్ ను విజయవంతం చేయాలని అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగిందిఈ సమావేశంలో కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ టీజేఎస్ సిపిఐ సిపిఎం రాజకీయ నాయకులతోపాటు బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంఘాల అధ్యక్షులు కుల సంఘాల అధ్యక్షులు ప్రజా సంఘాల అధ్యక్షులు మహిళా సంఘ అధ్యక్షులు అడ్వకేట్లు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## పదవతరగతి సర్టిఫికెట్లు పోయాయి

- ఎవరికైన దొరికినచో ఇవ్వగలరు



వికారాబాద్ అక్టోబర్ 16, (జనంసాక్షి): బంట్వారం మండల కేంద్రానికి చెందిన కె బాలమని తండ్రి అనంతయ్య అను పేరు గల ఎస్ఎస్సి మెమో ఒరిజినల్ సర్టిఫికెట్ , ఇంటర్ మెమోస్ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తేది : 15 సెప్టెంబర్ 2025 సోమవారం రోజున వికారాబాద్ నుండి బంట్వారం బస్సులో వస్తుండగా నా ఒరిజినల్ సర్టిఫికెట్స్ మిస్ కావడం జరిగింది. నా యొక్క సర్టిఫికెట్స్ ఎక్కడ వెతికిన ఆ చూకీ లభించలేదు. కావునా దయచేసి నా సర్టిఫికెట్స్ ఎవ్వరికైనా దొరి కితే గ్రామం , మండలం బంట్వారం వికారాబాద్, కె బాలమణి భర్త రవీందర్ కు సమాచారం ఇవ్వగలరు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9963380569.

## తపస్ సంఘంలో చేరిన కాలే శ్రీశైలం



ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 16(జనంసాక్షి): రంగారెడ్డి జిల్లా మంచాల గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కాలే శ్రీశైలం గురువారం తపస్ రాష్ట్ర అధ్యక్షులు కానుగంటి హనుమంతరావు మరియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొట్ల కాశిరావు , పూజారి రమేశ, జిల్లా గౌరవ అధ్యక్షులు ఘనపురం సురదీర్ ఆధ్వర్యంలో తపస్ సభ్యత్వం స్వీకరించి సంఘంలో చేరడం జరిగింది.

## బీసీలకు అన్యాయం జరిగితే ప్రభుత్వ గద్దె కూల్చుతాం

- 42 శాతం రిజర్వేషన్ బీసీలకు ఇస్తామని నమ్మించి మోసం చేస్తారా
- బిసి సేన రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జయ మండిపాటు



జిల్లేడు చౌదరిగూడ (జనంసాక్షి): ఈ ప్రభుత్వం బీసీలకు 42 శాతం ఇస్తామని నమ్మించి బీసీలను నట్టింట ముంచే ప్రయత్నం చేసిందని ప్రభుత్వంపై రంగారెడ్డి జిల్లా బీసీ సేన మహిళ ప్రధాన కార్యదర్శి జయ మండపడ్డారు. ఈ ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేస్తే గద్దెకులుస్తామని అన్నారు అగ్రవర్ణ నాయకులు కుట్ర పూర్వకంగా బీసీలను అణిచివేసే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. బీసీలు అందరు మెలకున్నారు మీ అంతు చూస్తామని షాపాతం చేస్తున్నారు ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేస్తే గద్దె కూల్చడం కాయం అని బీసీసేన తరాపున జయ పేర్కొన్నారు.

## కొడంగల్‌లో బంద్ విజయవంతం

- స్వచ్ఛందంగా బంద్ పాటించిన వ్యాపారస్తులు
- కెడిపి జెఎసి ఆధ్వర్యంలో బంద్



కొడంగల్, అక్టోబర్ 16 (జనంసాక్షి): మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలను ఇతర ప్రాంతాలకు తరలించవద్దని కెడిపి జేఏసీ ఆధ్వర్యంలో కొడంగల్ తలపెట్టిన బంద్ విజయవంతమైంది, కెడిపి జెఎసి ఆధ్వర్యంలో గురువారం కోడంగల్ బంద్ స్వచ్ఛందంగా నిర్వహించారు,ఈ సందర్భంగా కెడిపి జెఎసి కన్వీనర్ లక్ష్మీనారాయణ గుప్తా, కో కన్వీనర్ లు గంటి సురేష్ కుమార్, ఎరన్ పల్లి శ్రీనివాస్, రమేష్ బాబు, కెడిపి సలహాదారులు దామోదర్ రెడ్డి, మధుసూదన్ యాదవులు మాట్లాడుతూ కోడంగల్ నుండి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నప్పటి నుండి కోడంగల్ ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని చెప్పి రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన తర్వాత మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలను ఏర్పాటు చేస్తామని చెప్పి ఇతర ప్రాంతాలకు తరలించడం చూస్తుంటే ఈ ప్రాంతం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధి అర్థమవుతుందన్నారు, కొడంగల్ ప్రాంతం అనేక రోజులుగా వెనుకబాటుకు గురవుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి కావడంతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అనేక ఆశలతో ఉన్న కోడంగల్ ప్రజల ఆశలను వమ్ము చేశారన్నారు, మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాల తరలింపును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు, ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ ప్రాంతానికి తీసుకువస్తామన్న మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాల పాఠశాలలను కొడంగల్ లో ఏర్పాటు చేస్తామని చెప్పారో అదే ప్రాంతంలో ఏర్పాటు చేస్తే ఎప్పటిలాగే గుండెల్లో పెట్టుకోని చూసుకుంటామన్నారు, ఈ ప్రాంతం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి అయినా తర్వాత కూడా అభివృద్ధికి నోచుకోకపోతే కోడంగల్ పరిస్థితి ఎప్పటికీ మారదన్నారు, మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలతో పాటు అనేక పరిశ్రమలు తీసుకువచ్చి ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలన్నారు, వారం రోజులుగా ఉద్యమాన్ని కొనసాగిస్తున్న ప్రభుత్వం నుండి ఎటువంటి ప్రకటన చెయ్యకపోవడం చూస్తుంటే ఈ ప్రాంత ప్రజల మనోభావాలతో అవసరం లేదా అన్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం నుండి స్పష్టమైన ప్రకటన రావాలన్నారు, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు, ఈ కార్యక్రమంలో బుస చంద్రయ్య. నవాజ్. రమేష్ బాబు. వెంకట్ రామ్ రెడ్డి.మాసాని వెంకటయ్య.అనిల్. నందరం రాజెందర్.ప్రవీణ్. పవన్. శాంత్ కుమార్. భీమ్ రాజు.రవీందర్ నాయక్ . మురళీధర్ రెడ్డి. నజర్. సూర్య నాయక్.ఓం. భాను పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజం కోసం
# క్యాంపస్ ఎకో బజార్ ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం









హయత్ నగర్, అక్టోబర్ 16 (జనంసాక్షి): నేడు హయత్ నగర్ లోని డిగ్రీ కళాశాల లో విద్యార్థులకు పర్యావరణం పై అవగాహన కోసం విద్యార్థుల భాగస్వామ్యం తో కళాశాల ఆవరణలో ఎకో క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎకో క్లబ్, క్యాం పస్ ఎకో బజార్ ను ఉదయం పది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్, ఎకో క్లబ్ చైర్మన్ డాక్టర్ పి సురేష్ బాబు, అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ బాటని, ఎకో క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్. ఆర్. యాదగిరి లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాంపస్ ఎకో బజార్ లో విద్యార్థు లచే తయారు చేయబడిన స్టాళ్లు నిర్వహిస్తామని, అందులో పర్యావరణ రహిత వస్తువులు, సహజమైన ఆహార పదార్థాలు, ప్లాస్టిక్ నిర్మూలన చేసే గ్రీన్ క్రాకర్స్, తెలంగాణ వంటకాలు, ఎకోబుక్ స్టాల్ రీడింగ్ పెంపొందించడం, మిల్లెట్ ఫుడ్స్, ఆరోగ్యానికి ఉప యోగపడే జ్యూస్ లు, చేనేత స్టాల్, శకినాలు, సర్వపిండి తదితర వంటకాలు విద్యార్థులే తయారు చేస్తారని వారు తెలిపారు. వస్తువులను, పదార్థాలను విద్యార్థులకు, ప్రజలకు అమ్మడం అవగాహన పెంపొందించడం చేస్తారని, తద్వారా ఆర్గానిక్ ఆహార పదార్థాల ఉత్పత్తులు, ప్రజల్లో అవగాహన చేయడం ద్వారా విద్యార్థుల్లో వ్యాపారపరమైన నైపుణ్యా లు నేర్చుకుంటారని వారు తెలియజేశారు. నేడు జరగబోయే కార్యక్రమానికి హయత్ నగర్ ప్రజలు, కళాశాల విద్యార్థులు ఎకో బజార్లో నిర్వహించే స్టాళ్లను సందర్శి ంచి వస్తువులను కొనుగోలు చేయవచ్చని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ ఇందిర, డాక్టర్ నరసింహ, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్ట ర్ మధు, ఐకుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ యాదగిరి రెడ్డి, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ సుబ్ర మణ్యం, కళాశాల లైబ్రేరియన్ డాక్టర్ దుర్గాప్రసాద్, కళాశాల సిబ్బంది, పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యం, పర్యావరణ రక్షణే ప్రథమ కర్తవ్యం

- ఆటోనగర్ కాలుష్య సమస్య పై చర్యలు తీసుకోవాలి
- కొప్పుల నర్సింహ్మా రెడ్డి



హయత్‌నగర్, అక్టోబర్ 16 (జనంసాక్షి): మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఆటోనగర్ డంపింగ్ యార్డ్ నుండి ఏర్పాటైన స్టార్మ్ వాటర్ డ్రైన్ లైన్‌లో అక్రమంగా కెమికల్ మురుగునీరు విడుదల కావడం, బాక్స్ డ్రైన్ నాళాల్లో డ్రెయినేజీ మురుగు కలిసిపోవడం వలన పరిసర ప్రాంతాల్లో విపరీతమైన దుర్వాసనతో పాటు తీవ్ర కాలుష్యం వ్యాపి చెంది 20 నుండి 30 కాలనీల ప్రజలు దుర్వాసన, ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పరిసర కాలనీ వాసులతో పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అటవీ ప్రాంతం లో కెమికల్ నీరు నిల్వ ఉండటం వల్ల చెట్లు ఎండిపోవడం, వన్య ప్రాణుల జీవితం ప్రమాదం తీవ్ర ఆందోళన కలిగించే పరిణామమని ఆయన పేర్కొన్నారు. సమస్యల నిర్మూలన కోసం వెంటనే చర్యలు చేపట్టాలని కార్పొరేటర్ స్పష్టంగా డిమాండ్ చేశారు. కెమికల్ నీటిని పూర్తిగా నిలిపివేసి నిర్మూలించాలి, డ్రెయినేజీ మురుగు నీరు డ్రైన్ లైన్స్‌లో కలవకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలి, కాలుష్యానికి కారణమైన బాధ్యు లపై కఠిన చర్యలు తీసుకోవాలి, ఫారెస్టు, జిహెచ్ఎంసి, హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు శాఖల అధికారులు సమన్వయం తో తీవ్రమైన ఈ సమస్యను పరిష్కరించాలని వారు అన్నారు. తక్షణ చర్యలు తీసుకోకపోతే పరిసర కాలనీ వాసులతో కలిసి తీవ్ర నిరసనకు దిగుతామని వారు అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల సంక్షేమ నాయకులు కత్తుల రాంబాబు, సత్యనారాయణ రెడ్డి, దూగుంట్ల నరేష్, శోభన్ బాబు, సంతోష్, మధు, తదితరులు పాల్గొన్నారు.

### ఈనెల 19న జరగనున్న ఘట్కేసర్

# గురుకుల్ పూర్వ వైభవం సమావేశం జయప్రదం చేయండి

- **గురుకుల పాఠశాలలో జరుగుతున్న పరిణామాలపై ప్రజా సంఘాలను పిలుస్తున్న అఖిలపక్ష నాయకులు**

**ఘట్కేసర్, అక్టోబర్, 16 (జనంసాక్షి):** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీ (ఏడెడ్) గురుకుల పాఠశాలలో జరుగుతున్న పరిణామాలపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వచ్చిన అఖిలపక్ష నాయకులు సింగిరెడ్డి రామిరెడ్డి, బండారి శ్రీనివాస్ గౌడ్, ఏనుగు సుదర్శన్ రెడ్డి. వేముల సంజీవ్ గౌడ్. జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి, రేసు లక్ష్మారెడ్డి. పాఠశాల పరిస్థితిని హెడ్మాస్టర్ నీ పిలిచి తెలుసుకోవడం గత కొన్ని రోజులుగా జరుగుతున్న పరిణామాలపై వారు మాట్లాడుతూ గురుకుల్ అంటే ఒక చరిత్ర గల విద్యాసంస్థ అంత పేరు ప్రతిష్ట కలిగిన ఈ పాఠశాలను కించపరిచేలా పేరు ప్రతిష్టను దెబ్బతినేలా కొంతమంది చేస్తున్న ప్రయత్నాన్ని వారు ఖండించారు. ఈ పాఠశాల దినదిన దీన స్థితికి చేరుకోవడంతో చాలా బాధను కలిగిస్తుందని, దీన్ని ప్రభుత్వం ఎండోమెంట్ నుంచి స్వాధీనం చేసుకోవాలని గురుకుల్ పూర్వ వైభవాన్ని తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, దీనికి ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా ముందుకు రావాలని. దీనిని కొంతమంది తమ సొంత లాభం గురించి వాడుకుంటున్న వారిని హెచ్చరించడం జరిగింది. పాఠశాల పరిస్థితి చాలా దీనంగా ఉందని పాఠశాలలో సత్వరమే బోధన సిబ్బందిని ప్రభుత్వం ద్వారా నా, లేక స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా నియమించాల్సిన అవసరం ఎంతగానో ఉంది. అనంతరం విద్యార్థుల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందని, ఈ విద్యాసంస్థ లను ఎవరు రాజకీయంగా వాడుకోవాల్సిన అవసరం లేదని సమావేశం అభిప్రాయపడింది. ఇప్పటికైనా కొంతమంది తమ స్వార్థ ప్రయోజనాలను వీడి విద్యాసంస్థకు పూర్వ వైభవాన్ని తీసుకురావాల్సిందిగా ఘట్కేసర్ ప్రజలకు పూర్వ విద్యార్థులకు,రాజకీయ పార్టీ నాయకులకు, యువజన సంఘాలకు సమావేశంలో మనవి చేయడం జరిగింది. ఈనెల 19న ఆదివారం ఉదయం 10 గంటలకు



గురుకుల్ మైదానంలో జరిగే పూర్వ విద్యార్థులు, యువజన సంఘాల అన్ని పార్టీల నాయకుల జేఏసీ మద్దతుతో నిర్వహించే గురుకుల్ పరిరక్షణ కార్యాచరణ సమావేశానికి ప్రతి ఒక్కరూ హాజరై ఈ విద్యాసంస్థను ఏ విధంగా కాపాడాలి, పూర్వ వైభవాన్ని తీసుకురావాల్సిన అవసరం పై తమ తమ అభిప్రాయాలను తెలియజేయాలని, సమావేశాన్ని విజయవంతం చేయాలని వారు మనవి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎం ఎల్ ఎ పోటిదారులు ఏనుగు సుదర్శన్ రెడ్డి, బీజేపీ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు చందుపట్ల మహిపాల్ రెడ్డి, కొమ్మిడి మధుసూదన్ రెడ్డి, అభయ్, సారా మురళి గౌడ్, ఎండి నజీర్. దేవరకొండ రాజా చారి. అల్లు కమలాకర్, ఎం ఏ ఖలీల్, బబ్బురి శ్రీనివాస్ గౌడ్, మందడి శ్రీనివాస్ రెడ్డి, బొంత సుధాకర్, విక్రాంత్ రెడ్డి, భోగా అర్జున్, నగేష్, జహంగీర్, అంజయ్య చారి, రొడ్డ యాదగిరి,రజనీష్, కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ రెడ్డి,పాఠశాల హెడ్మాస్టర్ రజిని, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ ఎండి సిరాజ్ తదితర అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాల్మకుల జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు ట్రాఫిక్ అవగాహన

**రాజేంద్రనగర్, అక్టోబర్ 16 (జనంసాక్షి):** భావి భారత పౌరులైన విద్యార్థులకు ట్రాఫిక్ పై అవగాహన కల్పించడంతోపాటు వారిని ట్రాఫిక్ విధులలో భాగస్వామ్యం చేయాలనే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం శంషాబాద్ మండలంలోని పాల్మకుల గ్రామంలో జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏసీపీ ట్రాఫిక్ శంషాబాద్ పి. నాగభూషణం ప్రధాన అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ భద్రత మన అందరి బాధ్యత. ప్రతి విద్యార్థి చిన్నప్పటినుంచే ట్రాఫిక్ నియమాలు పాటించే అలవాటు చేసుకోవాలి. ఇంట్లో తల్లిదండ్రులు హెల్మెట్ ధరించకపోతే వారిని ప్రోత్సహించాలి. మద్యం సేవించి వాహనాలు నడపొద్దని వారిని చెప్పాలి. మైనర్లు వాహనాలు నడపడం ప్రమాదకరమని గుర్తించాలి అన్నారు. ఈ సందర్భంగా శంషాబాద్ ట్రాఫిక్ సీఐ ప్రమోద కుమార్, ఎస్ఐ రమేష్ విద్యార్థులకు ప్రత్యక్ష ప్రదర్శనలతో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ఎడమవైపు నడవడం, రోడ్డు దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్ ఉపయోగించడం, పాదచారులకు ప్రాధాన్యత ఇవ్వడం వంటి విషయాలను విద్యార్థులకు చూపించి వివరించారు.అదేవిధంగా ట్రాఫిక్ సిబ్బంది ఉపయోగించే విహెచ్ఎఫ్ సెట్, స్పీడ్ మానిటరింగ్ పరికరాలు, పైట్యాబ్ ద్వారా వేగంగా వెళ్తున్న వాహనాలను గుర్తించి ఫోటోలు తీసి చలాన్ జనరేట్ చేసే విధానాన్ని



కూడా ప్రత్యక్షంగా చూపించారు. అనంతరం విద్యార్థులను పాల్మకుల ప్రధాన రోడ్డుపై ట్రాఫిక్ డ్యూటీలో పాల్గొనేటట్లు చేసి, వాహనాలను ఎలా ఆపాలి, పాదచారులను ఎలా దాటనివ్వాలి వంటి అంశాలను ప్రాక్టికల్‌గా చూపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్‌రావు, ఉపాధ్యాయులు, ట్రాఫిక్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## శంషాబాద్ విమానాశ్రయంలో బంగారం స్వాధీనం

**రాజేంద్రనగర్,అక్టోబర్ 16 (జనంసాక్షి):** శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో డైరెక్ట రేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు భారీగా బంగారం స్వాధీనం చేసుకు న్నారు. కువైట్ నుంచి షార్జా మీదుగా హైదరాబాద్ వచ్చిన ఓ ప్రయాణికుడిని అధికారులు అనుమానాస్పదంగా గుర్తించి తనిఖీ చేశారు. ఈ తనిఖీలో 7 బంగారు కడ్డీలు బయట పడ్డాయి. సుమారు 1.8 కిలోల బరువున్న ఈ బంగారపు కడ్డీల విలువ రూ. 2.37 కోట్లు ఉంటుందని డీఆర్ఐ అధికారులు తెలిపారు. కడ్డీలు ప్రత్యేకంగా రూపకల్పన చేసి శరీరంలో దాచిపెట్టినట్లు తెలుస్తోంది. ప్రయాణికుడు



కస్టమ్స్ చెక్‌పాయింట్‌ను దాటే ప్రయత్నం చేస్తున్న సమయంలో పట్టుబడ్డాడు.నిందితుడిని అధికారులు అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. బంగారం ఎవరికి అందించాల్సిందో, వెనుక ఉన్న ముఠా ఎవరనేది తెలుసుకు నేందుకు మరింత దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సమాచారం. డీఆర్ఐ అధికారులు అంతర్జాతీయ స్థాయిలో బంగారం అక్రమ రవాణాపై గట్టి నిఘా కొనసాగిస్తున్నారు.

## అక్రమ ఇసుక ఫిల్టర్,ను ధ్వంసం చేసిన అధికారులు

**తలకొండపల్లి అక్టోబర్16 (జనంసాక్షి):** అక్రమ ఇసుక ఫిల్టర్ల పై రెవెన్యూ అధికారులు,పోలీసులు సంయుక్తంగా గురువారం దాడులు నిర్వహించారు.తలకొండపల్లి మండలంలోని చుక్కాపూర్,చెన్నారం గ్రామ శివారులో అక్రమంగా నిర్వహిస్తున్న కృత్రిమ ఇసుక ఫిల్టర్లను ఎస్సై శ్రీకాంత్,రెవెన్యూ ఇన్ స్పెక్టర్ శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో దాడులు జరిపి సామాగ్రిని ధ్వంసం చేశారు.ముందస్తు సమాచారం తెలుసుకున్న ఫిల్టర్ల నిర్వాహకులు అక్కడ ఎలాంటి వాహనాలు పెట్టకుండా జాగ్రత్త పడ్డారు.అధికారులు వెళ్లిన సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ఉన్న యంత్రాలను,మట్టి కుప్పలను ధ్వంసం చేశారు. అక్రమంగా కృత్రిమ ఇసుకను తయారు చేస్తే కఠినంగా వ్యవహరిస్తామని,క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాలలో శాస్త్రీయ ఆలోచనతో సామాజిక మార్పు కార్యక్రమం

**ఘట్కేసర్, అక్టోబర్, 16 (జనంసాక్షి):** మెరుగైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ శాస్త్రీయ ఆలోచన పెంపొందించు కోవాలని, స్ఫూర్తి ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కుంటోళ్ళ యాదయ్య అన్నారు. ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండాపూర్ సంస్కృతి ఇంజనీరి ంగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల తో స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న శాస్త్రీయ ఆలోచన తో సామాజిక మార్పు కోసం ఇంటరాక్టివ్ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ మేరకు యాదయ్య మాట్లాడుతూ.. ప్రజలు తన స్వార్థం తో సామాజిక బాధ్య తను విస్మరిస్తున్నారని, నేడు యువత లో శాస్త్రీయ ఆలోచన విధానం కొరవడిందని తెలిపారు. స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శాస్త్రీయ ఆలోచన తో చేపడుతున్న 10 అంశాల ను విద్యార్థులకు వివరించారు. అనంతరం సంస్కృతి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ హరి ప్రసాద్ మాట్లాడుతూ సామాజిక శ్రేయస్సు కోసం పనిచేస్తున్న సంస్థలతో ఎన్ఎస్ఎస్ కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఆర్గనైజేషన్ సభ్యులు పరుశురాం, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల పరిశీలించిన

### ఎంపీడీవో గ్యామ



**దోమ అక్టోబర్ 16 (జనంసాక్షి):** దోమ మండల పరిధిలోని రాకొండ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ఎండిఓ గ్యామ గురువారం నాడు దోమ మండల పరిధిలో ని రాకొండ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను ఎండిఓ గ్యామ పరిశీలించడం జరిగింది.వారు లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు వచ్చినవారు తొందరగా బేస్మెంట్ పూర్తిచేయాలనిసూచించారు .ఇందిరమ్మ ఇల్లు వచ్చి ఇప్పటికీ పూర్తి కానీ ఇండ్లు తొందరగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు గ్యామతెలియజేశాడు.అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లు బేస్మెంట్ పూర్తి చేసినవారికి లబ్ధిదారులకు ఫస్ట్ విడతలో 1 ఒక లక్ష రూపాయలు మీ యొక్క అకౌంట్లో డబ్బులు జమ అవుతాయని లబ్ధిదారులకు తెలియజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవికుమార్, మాజీ సర్పంచ్ లు చాపల వెంకటయ్య,చాపల లక్ష్మయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు, మజ్జిగ వెంకటయ్య, కొత్త చంద్రయ్య, చాపల శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ టీ.వెంకటయ్య, కావలి లక్ష్మయ్య ,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## బీసీ బంద్ కు అందరు సహకరించాలి

- **బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్**

**తలకొండపల్లి అక్టోబర్16 (జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇచ్చినందుకు నిరసనగా ఈ నెల 18న నిర్వహించే బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే బంద్‌లో సకల జనులు పాల్గొని విజయవంతం చేయాలని తలకొండపల్లి మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. తలకొండపల్లి మండల కేంద్రంలో గురువారం పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ..పార్టీలకు అతీతంగా బీసీ బంద్ కు సకల కులస్తులు అందరు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు జోలం వెంకటయ్య యాదవ్,గుండ్రాతి లింగం గౌడ్,కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



# పాలకులకు కోర్టులకు బీసీలు కనిపించడం లేదు

- బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్



**మహేశ్వరం,అక్టోబర్ 16(జనం సాక్షి):** పాలకులకు కోర్టులకు బీసీ జనాభా కనిపించడం లేదని బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ గురువారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.ఈనెల18 తేదీన బంద్ కు బీసీ జన చైతన్య వేదిక,42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన సమితి,మండల్ ఆశయ సాధన సమితి, హిందూ కులాల ఐక్య వేదిక, మండల్ ఆర్మీ,బీసీ కుల సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నా యన్నారు. దేశ,రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు రాజకీయ పార్టీలకు, కోర్టులకు బీసీల స్థితిగతులు కనిపించక పోవడం దురదృష్టకరమన్నారు. అగ్రవర్ణ రాజకీయ పార్టీలన్నీ బీసీలను ఏడు దశాబ్దాల నుంచి ఓట్లు కోసమే వాడుకుయన్నారు. బీసీల స్థితిగతుల మీద,బీసీల బాగోగులు ఏనాడు పట్టించుకోలే దన్నారు. దేశ, రాష్ట్ర సంపదను సృష్టించే బీసీ ప్రజలకు న్యాయ స్థానాలలో న్యాయం దొరకడం లేదన్నారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి బీసీలను మోసం చేస్తుందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీకి బీసీలు కనిపించకపోవడం బాధాకర మన్నారు. బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలల్లో 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసే వరకు బీసీ జన చైతన్య వేదిక,42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన సమితి, మండల్ ఆర్మీ,హిందూ కులాల ఐక్య వేదిక,బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన పోరాటం చేస్తామన్నారు. సబ్బండ వర్గాల ప్రజలందరూ బంద్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

### కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మనుషులతో పాటు,

# పాడి పశువులకు కూడా మందుల కొరత వేధిస్తోంది



**ఘట్కేసర్, అక్టోబర్, 16 (జనం సాక్షి):** భారత్ పశు ధాన్ అభియాన్ లో భాగంగా మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండలం ఎదులాబాద్ గ్రామంలో జిల్లా పశుసంవర్ధక శాఖ వారు నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ మేడ్చల్ నియోజకవర్గం కాంటెస్టేడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ సంకల్పంతో పాడి పశువులకు ఏకకాలంలో టీకాల ద్వారా గాలి కుంటు వ్యాధి నివారణకు మండలంలో ని ఎదులాబాద్ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై, పశువుల ఆరోగ్యాన్ని ఎల్లవేళలా కాపాడుకోవడం ద్వారా పునరుత్పత్తి పెంచుకోవడం జరుగుతుందని, కానీ మండలం లో పశు సంవర్ధక శాఖ వారి వద్ద సరిపడా మందులు మరియు టీకాలు లేకపోవడం వల్ల దాదాపు 3,4 సంవత్సరాలుగా రైతులు తమ పాడి పశువులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని,ఈ పరిస్థితుల పట్ల విసిగి వేసారిన ప్రజలు, ప్రైవేటు వ్యాపారుల ద్వారా మందులు కొనుగోలు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని వ్యవస్థల్లో విఫలమైన కాంగ్రెస్ నేతృత్వంలోని రాష్ట్ర ఇప్పటికైనా కళ్ళు తెరిచి పశుసంవర్ధక శాఖకు సరిపడా మందులు అందివ్వాలని డిమాండ్ చేశారు.

## జిల్లా పరిషత్ పాఠశాలను తనిఖీ నిర్వహించిన జిల్లా విద్యా శాఖ అధికారి



**నూగూర్ వెంకటాపురం అక్టోబర్ 16(జనం సాక్షి):** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని జెడ్ పి.ఎస్.ఎస్, పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, ఉల్లాస్ జిల్లా కోఆర్డినేటర్ పీర్ల కృష్ణ బాబు ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థుల ప్రగతి పత్రాలను, మార్క్స్ రిజిస్టర్ లను పరిశీలించారు. ప్రతి విద్యార్థికి స్లిప్ టెస్ట్ లో వచ్చిన మార్పులు ఆధారంగా గ్రేడ్లను గుర్తించాలని అన్నారు. విద్యార్థి ఏ సబ్జెక్టులో ఏ గ్రేడ్‌లో ఉన్నాడో గుర్తించాలని తెలిపారు. పదవ తరగతి విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడుతూ విద్యార్థులకు భౌతిక శాస్త్రము, రసాయన శాస్త్రంపై విద్యార్థులు సామర్థ్యాన్ని పరిశీలించారు. విద్యార్థులకుభౌతిక శాస్త్ర పాఠ్యాంశాన్ని బోధించారు. ఆంగ్లము, గణితంలో విద్యార్థులకు ఉన్నటువంటి సామర్థ్యాలను గుర్తించి తగిన సూచనలు చేశారు. వర్కర్లతో చర్చించి ప్రతిరోజు మెనూ ప్రకారం తప్పనిసరిగా పెట్టాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జివివి సత్యనారాయణ, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి ములుగు, ఉల్లాస్ జిల్లా కోఆర్డినేటర్ కృష్ణ బాబు గారుఈరోజు ఉదయం 8:45 నిమిషాలకు వెంకటాపురం పాఠశాలకి విచ్చేసి ప్రార్థన సమయంలో హాజరు అగుట జరిగింది. తర్వాత పదవ తరగతి విద్యార్థుల ప్రగతి పత్రాలను, మార్క్స్ రిజిస్టర్ లను పరిశీలించి ప్రతి విద్యార్థికి స్లిప్ టెస్ట్ లో వచ్చిన మార్కుల ఆధారంగా గ్రేడులను గుర్తించాలని విద్యార్థి ఏ సబ్జెక్టులో ఏ గ్రేడ్ లో ఉన్నారు మొత్తం మీద విద్యార్థి ఏ గ్రేడులో ఉన్నారు సూచించాలని తెలియజేశారు. తర్వాత పదవ తరగతి విద్యార్థుల తో ముఖాముఖి పాల్గొనుట జరిగినది. విద్యార్థులకు భౌతిక శాస్త్రము, రసాయన శాస్త్రంపై విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించి స్వయంగా భౌతిక శాస్త్ర పాఠ్యాంశాన్ని బోధించడం జరిగినది .అదేవిధంగా ఆంగ్లము మరియు గణితంలో పట్ల విద్యార్థులకు ఉన్నటువంటి సామర్థ్యాలను గుర్తించి విద్యార్థులకు తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. తర్వాత మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన బియ్యం పరిశీలించి వంట చేయు వారితో చర్చించి వారికి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రతిరోజు మెనూ ప్రకారము తప్పనిసరిగా ఇవ్వాలని సూచనలు చేశారు.

## మరోసారి గులాబీ జెండా ఎగురవేస్తాం

### మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

షేక్‌పేట్, అక్టోబర్ 16: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మరోసారి గులాబీ జెండా ఎగరవేయడం ఖాయం మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్, నాయకులు ముఠా జయసింహ, చెరక మహేష్‌తో బుధవారం ఆయన సమావేశం నిర్వహించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అన్ని వర్గాలవారి మద్దతు మాగంటి సునీతకే ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వేముల ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ గంగపుత్రుల సంక్షేమం కోసం కృషి చేస్తామని అన్నారు. షేక్‌పేట్ గంగపుత్ర సంఘం అధ్యక్షుడు గుర్రం నాగరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనం దేశి మాణిక్ రావు, ప్రధాన కార్యదర్శి చెరక గణేష్ పాల్గొన్నారు.

బృందావన్ కాలనీలో జీవన్‌రెడ్డి ప్రచారం



షేక్‌పేట్ డివిజన్‌లోని బృందావన్ కాలనీలో ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముస్లిం మైనార్టీ సోదరులను సలాం, ఆదాబ్ అంటూ అప్యాయంగా పలకరించి కేసీఆర్ సాబ్‌కు ఓటు ఇవ్వాలని కోరారు. మాగంటి సునీతా గోపీనాథ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జీవన్‌రెడ్డి ఓటర్లను కోరారు. ప్రచారంలో భాగంగా షేక్‌పేటలో ఆటో నడిపారు. ఆయన వెంట నాయకులు ముఠా జయసింహ, శ్రీధర్ రెడ్డి, అక్బర్ హుస్సేన్, షకీల్ అహ్మద్ తదితరులు ఉన్నారు.



## సజావుగా ట్రాఫిక్ నిమిత్తం మదీనాగూడలో 'యు' టర్న్ మార్పు

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 16 (జనంసాక్షి) :** నిత్యం రద్దీగా ఉండే మియాపూర్ నుండి లింగంపల్లి చౌరస్తా వరకు ఉన్న ప్రాంతాన్ని ప్రాధాన్యత క్రమంలో రద్దీరహిత మార్గంగా తీర్చిదిద్దడానికి ట్రాఫిక్ విభాగం పోలీసు అధికారులు పలు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారని మియాపూర్ ట్రాఫిక్ విభాగం పోలీస్ ఇన్స్పెక్టర్ ప్రశాంత్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం మదినగూడ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హెలిక్స్ హాస్పిటల్ వద్ద వర్షపు నీటి సరఫరా నిమిత్తం ఏర్పాటు చేయనున్న పైప్ లైన్ ను అమర్చనున్న దరిమిలా హెలిక్స్ హాస్పిటల్ 'యు' టర్న్ వద్ద ట్రాఫిక్ నెమ్మదించడం జరిగిందని, తద్వారా వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతున్న విషయాన్ని గమనించి హెలిక్స్ హాస్పిటల్ యూ టర్న్ ను మరికొంత ముందుకు జరిపి సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వద్ద ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలు, ప్రయాణికులు, వాహనదారులు ఈ విషయాన్ని గమనించి తమ ప్రయాణాన్ని మరింత సుగమంగా మార్చుకోవాలని సీఐ ప్రశాంత్ సూచించారు.

## కుమారుడి దాడికి తల్లిదండ్రులకు గాయాలు

**రాజేంద్రనగర్, అక్టోబర్ 16 (జనం సాక్షి) :** గండిపేటలో దారుణం చోటుచేసుకుంది. తల్లిదండ్రులపైనే కుమారుడు కత్తితో దాడి చేశాడు. ఈఐపీఎల్ అపీలా అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న రవీందర్ రెడ్డి, భారతి దంపతులపై వారి కుమారుడు రఘుపాల్ రెడ్డి అర్ధరాత్రి దాడి చేయగా, ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. బాధితులను ఆసుపత్రికి తరలించగా, వారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ఎల్ఎల్‌బీ చదువుతున్న రఘుపాల్ గత కొంతకాలంగా మానసిక సమస్యలతో బాధపడుతున్నట్లు సమాచారం. కేసు నమోదు చేసి పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

## ఔటర్ రింగ్ రోడ్డుపై బస్సు ప్రమాదం

**రాజేంద్రనగర్,అక్టోబర్16(జనం సాక్షి) :** హిమాయత్ సాగర్ ఔటర్ రింగ్ రోడ్డుపై ఒక ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అదుపు తప్పి డివైడర్‌ను ఢీ కొట్టి, ఎదురుగా వస్తున్న బొలెరో వాహనాన్ని కూడా ఢీ కొట్టింది. ఘటనా స్థలం రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హిమాయత్ సాగర్ సమీపంలో ఉంది. బస్సులో సుమారు 30 మంది ప్రయాణికులు ఉన్నారు. ప్రమాదవశాత్తు ఎవరికి పెద్ద గాయం కాలేదు, కొంతమంది స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ప్రమాదం కారణంగా రోడ్డుపై ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు వెంటనే స్థలానికి చేరుకున్న ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సిహెచ్ రాజు ట్రాఫిక్ సిబ్బందితో కలిసి ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు. ప్రాథమిక పరిశీలనలో, డ్రైవర్ అధిక వేగం కారణంగానే ప్రమాదం జరిగిందని నిర్ధారించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జిమ్ ఏర్పాట్లలో కరెంట్ షాక్‌తో యువకుడు మృతి



**రాజేంద్రనగర్,అక్టోబర్16(జనం సాక్షి) :** నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని హైదర్ షాకోట్ ప్రధాన రహదారిపై గురువారం రాత్రి విషాదకర ఘటన చోటుచేసుకుంది. కొద్దిసేపట్లో ప్రారంభం కానున్న జిమ్ ఏర్పాట్ల సమయంలో హిమగిరి నగర్ కు చెందిన శివ (23) గుడిమల్కాపూర్ కు చెందిన మరో యువకుడు శివ కలిసి ఫ్లెక్సీల కోసం బారికేడ్లు లేపుతున్నారు. ఈ సమయంలో పైవున్న కరెంట్ తీగలు ప్రమాదవశాత్తు తగలడంతో స్థానిక హిమగిరి నగర్ కు చెందిన శివ అక్కడికక్కడే మృతి చెందాడు, మరో యువకుడు తీవ్ర గాయాల పాలయ్యాడు. సమాచారం అందిన వెంటనే అక్కడికి చేరుకున్న ఇన్స్పెక్టర్ హరికృష్ణారెడ్డి ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మంచాలలో రేవ్‌పార్టీ

### 25 మందిపై కేసు నమోదు

రంగారెడ్డి, అక్టోబర్ 16 : రంగారెడ్డి జిల్లా మంచాల మండలం లింగంపల్లి ఫాం హౌస్‌లో నిర్వహిస్తున్న రేవ్ పార్టీని బుధవారం అర్ధరాత్రి పోలీసులు భగ్నం చేశారు. నగరానికి చెందిన పలువురు ప్రముఖులు లింగంపల్లి సమీపంలోని ఫాంహౌస్‌లో మహిళలతో కలిసి రేవ్ పార్టీ నిర్వహిస్తున్నట్టు సమాచారం అందుకున్న ఇబ్రహీంపట్నం ఏసీపీ రాజు, మంచాల సీఐ మధు ఆధ్వర్యంలో రిసార్టుపై దాడిచేశారు. రిసార్టులో నగరానికి చెందిన 25 మంది పురుషులు, 8 మంది మహిళలు మద్యం మత్తులో ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. ఘటనాస్థలంలో బీర్లు, మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకుని 25 మందిపై కేసు నమోదు చేశారు. నగరానికి చెందిన సప్తగిరి అనే వ్యాపారి స్నేహితులు 24 మంది కలిసి పార్టీ చేసుకునేందుకు బుధవారం రిసార్టుకు వచ్చారు. మరో 8 మంది మహారాష్ట్రకు చెందిన యువతులు ఉన్నారు. పోలీసులు వీరందరిని అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి రూ.2లక్షల నగదు, 10 కార్లు స్వాధీనం చేసుకున్నారు.